# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 27 | పేజీలు: 5 | వెల: రూ.4/- | శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## జీఎస్టీ పోర్టల్‌ను స్వయంగా సమీక్షించిన హైకోర్టు

### గంటన్నరపాటు విశ్లేషించిన ధర్మాసనం

### వ్యక్తిగతంగా హాజరైన జీఎస్టీ కమిషనర్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) మదింపు చేశాక ఆ శాఖ జారీచేసే నోటీసులపై జీఎస్టీ అధికారులు హైకోర్టుకు స్వయంగా వివరించారు. తమ పోర్టల్ పనితీరును వివరించేందుకు జీఎస్టీ కమిషనర్లు స్వయంగా విచారణకు హాజరై గంటన్నరపాటు వివరించారు. కంప్యూటర్ ద్వారా నోటీసుల జారీని ఆన్‌లైన్‌లో ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించారు. చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్, జస్టిస్ పీ శ్యాంకోశీ, జస్టిస్ సుద్దాల చలపతిరావు, జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌కు జీఎస్టీ పోర్టల్ పనితీరును వివరించారు.

# సీఎం రేవంత్‌తో బ్రిటన్ హైకమిషనర్ భేటీ



### తెలంగాణ విద్యార్థులకు చెవెనింగ్ స్కాలర్‌షిప్స్‌కు బ్రిటన్ అంగీకారం

### రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు శిక్షణ ఇచ్చేందుకు సుముఖత

### మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఆహ్వానం

### ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన బ్రిటీష్ హైకమిషనర్

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)

తెలంగాణ విద్యార్థులకు ఉన్నత విద్యను మరింత చేరువ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది. యూకే ప్రభుత్వం అందించే 'చెవెనింగ్ స్కాలర్‌షిప్స్'ను రాష్ట్రంలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు అందజేయడానికి బ్రిటన్ అంగీకారించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశంలో భారత బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ ఈ హామీ ఇచ్చారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. కో-ఫండింగ్ ప్రాతిపదికన ఈ స్కాలర్‌షిప్స్‌లను అందించడానికి ఆమె సుముఖత వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో విద్య, అభివృద్ధి, పెట్టుబడులకు సంబంధించిన పలు కీలక

..మిగతా 2లో



## మరోమారు నగరంలో భారీ వర్షం

### లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వరదనీరు

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)

నగరంలో మరోసారి భారీ వర్షం అతలాకుతలం చేసింది. బుధవారం రాత్రికురిసిన వర్షం నుంచి తేరుకోక ముందే గురువారం సాయంత్రం ఉన్నట్టుండి ఒక్కసారిగా వర్షం దంచికొట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యార్థులు, ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, పంజాగుట్ట, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఐటీ- కారిడార్‌తో పాటు- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మరికొన్ని గంటలపాటు- వర్షం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చేందుకు అవకాశముండడంతో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఫిల్మ్‌నగర్, ఎర్రగడ్డ, యూసఫ్‌గూడ, అమీర్‌పేట, బోరబండ, చార్మినార్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు

..మిగతా 2లో

## పేదల గృహ నిర్మాణాన్ని బీఆర్ఎస్ పట్టించుకోలేదు



### కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు కమీషన్లకే పరిమితం

### ముందు మీ ఇల్లు చక్కదిద్దుకోండి..

### కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి హితవు

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చూపాలని బీఆర్ఎస్‌కు సవాల్

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముందు తన ఇంటిని, పార్టీని చక్కదిద్దుకోవాలని హితవు పలికిన ఆయన, రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ సత్తా ఏమిటో చూపించాలని సవాల్ విసిరారు. "నీకు విజన్ ఉందా? మీ నాన్నకు ఉందా? అన్నది తెలుసుకో. మూడున్నరేళ్ల తర్వాత జరిగే ఎన్నికల నాటికి నువ్వు అమెరికాలో ఉంటావో, ఇండియాలో ఉంటావో కూడా ప్రజలకు సందేహంగా ఉంది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం వరంగల్ క్రాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన సుమారు 80 కుటుంబాలకు

..మిగతా 2లో

## అండగా ఉంటాం

### నేపాల్ నూతన ప్రధానికి మోదీ హామీ

### నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీల కర్కితో ప్రధాని మోదీ ఫోన్ సంభాషణ

### ఇటీవల ప్రాణనష్టంపై తీవ్ర సంతాపం

### శాంతి స్థాపన ప్రయత్నాలకు భారత్ మద్దతు ఉంటుందని స్పష్టం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)

కష్టకాలంలో ఉన్న పొరుగు దేశం నేపాల్‌కు భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ నూతన ప్రధానిగా నియమితులైన సుశీల కర్కితో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణ ఎంతో ఆత్మీయంగా, భరోసా ఇచ్చేదిగా జరిగిందని ప్రధాని మోదీ తెలిపారు. ఇటీవల నేపాల్‌లో జరిగిన నిరసనలు, సంభవించిన ప్రాణనష్టం పట్ల ప్రధాని మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో నేపాల్‌కు అండగా నిలుస్తామని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. నేపాల్‌లో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించేందుకు సుశీల కర్కి చేస్తున్న

..మిగతా 2లో

### యూఎస్ క్యాపిటల్ భవనం వెలుపల

## ట్రంప్ బంగారు విగ్రహం

### చేతిలో బిట్‌కాయిన్‌తో విగ్రహం రూపకల్పన

### కీలక వడ్డీ రేట్లను 0.25 శాతం మేర తగ్గించిన అమెరికా ఫెడ్

### క్రిప్టోకరెన్సీపై చర్చను ప్రోత్సహించేందుకే విగ్రహం ఏర్పాటు అన్న నిర్వాహకులు



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)

అమెరికాలో గురువారం రెండు ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఒకవైపు దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసేలా ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించగా, మరోవైపు అదే సమయంలో యూఎస్ క్యాపిటల్ భవనం వెలుపల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ స్వర్ణ విగ్రహం వెలవడం అందరి దృష్టినీ

..మిగతా 2లో

# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

### బీజేపీ, ఎన్నికల సంఘంపై రాహుల్ 'ఓట్ల దొంగతనం' ఆరోపణలు

### ఢిల్లీలో ఆధారాలతో మీడియా ముందుకు వచ్చిన ప్రతిపక్ష నేత

### కర్ణాటకలోని అలంద్‌లో 6 వేలకు పైగా ఓట్ల తొలగింపు యత్నం

### ఓట్ల దొంగలకు సీఈసీ రక్షణగా నిలుస్తున్నారని తీవ్ర విమర్శ

### ఇది ఆరంభం మాత్రమే, త్వరలో 'హైడ్రోజన్ బాంబ్' పేలుస్తానని వెల్లడి



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)

దేశంలో వ్యవస్థీకృతంగా 'ఓట్ల దొంగతనం' జరుగుతోందని, ఈ కుట్రకు పాల్పడుతున్న వారిని సాక్షాత్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కాపాడుతున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీలో కాసేపటి క్రితం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఎలా తొలగిస్తున్నారో ఆధారాలతో వివరించారు. కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో జరిగిన ఘటనను ఆయన ఉదాహరణగా చూపించారు. అక్కడ ఏకంగా 6,018 ఓట్లను అక్రమంగా తొలగించేందుకు ప్రయత్నం జరిగిందని రాహుల్ ఆరోపించారు. "ఇది అనుకోకుండా బయటపడిన ఒక ఉదంతం మాత్రమే. అలంద్‌లో మొత్తం ఎన్ని ఓట్లు తొలగించారో మాకు తెలియదు. కానీ 6,018 ఓట్ల తొలగింపు వ్యవహారం మాత్రం పట్టుబడింది" అని ఆయన తెలిపారు. ఈ కుట్ర ఎలా బయటపడిందో వివరిస్తూ "ఒక బూత్ లెవెల్ అధికారి తన బంధువు పేరు ఓటర్ల జాబితాలో కనిపించకపోవడంతో ఆరా తీశారు. ఆమె బంధువు ఓటును ఒక పొరుగు వ్యక్తి దరఖాస్తు ద్వారా తొలగించినట్లు రికార్డుల్లో ఉంది. ఆ పొరుగు వ్యక్తిని అడగ్గా, తనకేమీ తెలియదని, తాను ఏ దరఖాస్తు చేయలేదని చెప్పారు. అంటే, ఓటు తొలగించిన వ్యక్తికి తెలియదు, ఓటు పోగొట్టుకున్న వ్యక్తికీ తెలియదు. మధ్యలో మరేదో శక్తి ఈ ప్రక్రియను హైజాక్ చేసి ఓట్లను తొలగించింది" అని రాహుల్ వివరించారు. ఈ సందర్భంగా బీజేపీ, ఎన్నికల సంఘంపై రాహుల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

# దేశం కోసం జీవితం త్యాగం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ:

### బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం) దేశం కోసం జీవితం త్యాగం చేసిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ అన్నారు. గురువారం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా డివిజన్ బిజెపి అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్ పల్లి లో గల పి ఆర్ ప్యాలెస్ లోస్పెషల్ థాంక్స్ తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ హాస్పిటల్ వైద్యులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ బిజెపి మల్లారెడ్డి, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి, పార్టీ నాయకులు బాబూరావు, సోల్కర్ రెడ్డి, వనితారెడ్డి,షాబాద విజయ్ కుమార్ ,బాలకృష్ణ,శ్రీకాంత్ రెడ్డి,వాసు, రాజశేఖర్ రెడ్డి,పవన్ ,వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి,కవిత,సరిత రెడ్డి,అంబిక,పద్మావతి,స్వప్న రెడ్డి,రాకేష్ గౌడ్,రవికాంత్,విజయ్ యాదవ్,శివ,గోపాల్ ముదిరాజ్ ,వంశీ పుస్తకాల,సుధాకర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రక్తం దానం చేసిన దాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న బిజెపి నాయకులు



## మరోమారు నగరంలో భారీ వర్షం

మొదటి పేజీ తరువాయి...

ఎదుర్కొన్నారు. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు– తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, సూర్యాపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు– తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది.

## సీఎం రేవంత్‌తో బ్రిటన్ హైకమిషనర్ భేటీ

మొదటి పేజీ తరువాయి...

అంశాలపై చర్చించారు. తెలంగాణలో ప్రభుత్వం తీసుకురానున్న నూతన విద్యా విధానం ముసాయిదాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రిటీష్ హైకమిషనర్‌కు వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్ల నైపుణ్యాలను మెరుగుపరిచడానికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. దీనికి లిండీ కామెరాన్ సానుకూలంగా స్పందించారు. అనంతరం, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టులో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానించారు. దీంతోపాటు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (జీసీసీ), ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ వంటి కీలక రంగాల్లో పెట్టుబడులు పెట్టేడానికి ముందుకు రావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదనలన్నింటికి బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ సానుకూలంగా స్పందించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంతో తెలంగాణ–బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడతాయని భావిస్తున్నారు.

## అండగా ఉంటాం

మొదటి పేజీ తరువాయి...

ప్రయత్నాలకు భారత్ పూర్తి అండదండలు అందిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ స్వయంగా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని సుశీల కర్కితో ఆత్మీయంగా మాట్లాడాను. ఇటీవల జరిగిన ప్రాణనష్టంపై నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశాను. శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పే ఆమె ప్రయత్నాలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని మరోసారి హామీ ఇచ్చాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అదేవిధంగా, శుక్రవారం జరగనున్న నేపాల్ జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుశీల కర్కికి, నేపాల్ ప్రజలకు ప్రధాని మోదీ ముందుగానే శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేదల గృహ నిర్మాణాన్ని బీఆర్ఎస్ పట్టించుకోలేదు

మొదటి పేజీ తరువాయి...

కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని విమర్శించారు. "ప్రతి సంవత్సరం లక్ష ఇళ్లు కట్టినా, పదేళ్లలో పది లక్షల పేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరేది. కానీ గత ప్రభుత్వం కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల కమీషన్లపైనే దృష్టి పెట్టింది తప్ప పేదల గృహ నిర్మాణాన్ని పట్టించుకోలేదు" అని ఆయన ఆరోపించారు. పాము కోరల్లో విషం ఉన్నట్టు, బీఆర్ఎస్ నేతలు ఒళ్లంతా విషం నింపుకుని తిరుగుతున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్‌ను తిరస్కరించారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ తగిన బుద్ధి చెబుతారని పొంగులేటి జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు వేగంగా అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీపీసీసీ నాయకులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

### యూఎస్ క్యాపిటల్ భవనం వెలుపల

## ట్రంప్ బంగారు విగ్రహం

మొదటి పేజీ తరువాయి...

ఆకర్షించింది. 12 అడుగుల ఎత్తు ఉన్న ఈ విగ్రహంలో ట్రంప్ తన చేతిలో ఒక బిట్‌కాయిన్‌ను పట్టుకుని ఉన్నట్లు రూపొందించారు. ఈ విగ్రహాన్ని క్రిప్టోకరెన్సీ ఇన్వెస్టర్లు ఏర్పాటు చేసినట్లు ఏబీసీ అనుబంధ సంస్థ డబ్ల్యూజేఎల్‌ఏ వెల్లడించింది. డిజిటల్ కరెన్సీ భవిష్యత్తు, దేశ ద్రవ్య విధానం, ఆర్థిక మార్కెట్లలో ప్రభుత్వ జోక్యం వంటి అంశాలపై విస్తృత చర్చను రేకెత్తించేందుకే ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. క్రిప్టోకరెన్సీకి ట్రంప్ బహిరంగంగా మద్దతు పలికినందుకు గౌరవసూచకంగా కూడా దీనిని ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ విగ్రహం ఏర్పాటుతో ఆ ప్రాంతంలో జనసందోహం నెలకొంది.




# సమిష్టిగా పర్యావరణ మార్పులను ఎదుర్కొందాం

### భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ మహాపాత్ర

### ఉద్యానరంగంపై పర్యావరణ మార్పుల ప్రభావం పై జాతీయ సదస్సులో పిలుపు

### జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరు

ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం) పొంచి ఉన్న పర్యావరణ మార్పులను సమిష్టిగా ఎదుర్కోవాలని అప్పుడే మానవాళిని వ్యవసాయ, ఉద్యాన రంగాలను కాపాడుకోగలమని భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ మహాపాత్ర అన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతంగంపై పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పర్యావరణ మార్పులు కేవలం రైతాంగాన్ని, ప్రజలనే కాకుండా వాతావరణ శాఖను సైతం ఇబ్బంది పెడుతుందని అందుకు దీటైన వ్యూహాలతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విద్యాలయం, ఉద్యాన శాఖ, నాబార్డ్, ఎర్త్ సైన్సెస్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉద్యానరంగంపై పర్యావరణ మార్పుల ప్రభావం అనే అంశంపై ములుగులోని ఉద్యాన విశ్వవిద్యాలయం వేదికగా 18, 19 తేదీలలో నిర్వహిస్తున్న జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వాతావరణ అంచనాలు ప్రస్తుతం 40 నుంచి 50% మాత్రమే ఉన్నాయని మల్టీ ఫోర్కాస్ట్ మోడల్స్ తో దీన్ని అధికమిస్తామని ఆయన అన్నారు. మారుమూలలో ఉన్న చిన్న, సన్నకారు రైతుకు సైతం ఈ మార్పుల ప్రభావం తట్టుకునే తరుణోపాయాలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. పూర్తిస్థాయి పర్యావరణ మార్పులు ప్రస్తుతం కనిపిస్తున్నాయని అనుగుణంగా సాగులో మార్పులు, తగిన విధానాలు, పంటల ఎంపికలలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్లోబల్ యాక్షన్, లోకల్ ప్రొడక్షన్ పద్ధతిలో పంటల సాగు జరగాలని కోరారు. పర్యావరణ మార్పులు, వాతావరణానికి సంబంధించిన ప్రతి చిన్న అంశాన్ని ఎప్పటికప్పుడు దేశంలోని ప్రతి పౌరునికి అందేలా చూడాలని తెలిపారు. పర్యావరణ మార్పులను తట్టుకొని నాణ్యత, అధిక దిగుబడి నిచ్చే పంట రకాల వైపు పరిశోధనలు ముమ్మరం చేయాలి. ప్రతి వ్యక్తికి పర్యావరణ మార్పుల్లోని ప్రతి అంశాన్ని అర్థమయ్యేటట్టు అందించే ప్రయత్నం భవిష్యత్తులో జరగాలని కోరారు. ఇప్పటివరకు జరిగిన అన్ని పరిశోధనలు, విధానాలు దేశ ఆహార భద్రత కోసమే జరిగాయని, దేశ పోషక భద్రత కోసం అందరు పని చేయాలని అందుకు తగిన విధివిధానాలు రూపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి, అగ్రికల్చర్ ప్రొడక్షన్ కమిషనర్ ఎం.రఘునందన్ రావు అన్నారు. ఈ లక్ష్యానికి పర్యావరణ మార్పులు అడ్డుగా ఉన్నాయని, పరిష్కరించే ప్రయత్నాలు చేయాలని కోరారు. వాతావరణ శాఖ, సాంకేతిక నిపుణులు, శాస్త్రవేత్తలు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. పర్యావరణ ఉద్యానరంగంపై పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు అవకాశం ఉన్న ప్రతి సాంకేతిక, పరిశోధన అంశాన్ని రైతులకు చేరవేసేందుకు %శ్రీ% సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి తెలిపారు. ప్రభుత్వం, ఉద్యాన శాఖ, విశ్వవిద్యాలయం కలిసి రైతులకు ఎప్పటికప్పుడు చేదోడు వాదోడుగా ఉండి పర్యావరణ పర్యావరణ మార్పుల ప్రభావాన్ని జయిస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో నిపుణులు రూపొందించిన ఇంట్రడక్టరీ అగ్రికల్చర్ మెటీరియాలజీ అనే టెక్స్ట్ బుక్ ను, బుక్ ఆఫ్ అబ్స్ట్రాక్ట్ ను ప్రముఖులు విడుదల చేశారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ కె ఉదయభాస్కర్, బోర్లాగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఏషియా రీజనల్ ప్రోగ్రాం లీడర్ డాక్టర్ ప్రమోద్ కుమార్ అగర్వాల్, వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ భగవాన్ ప్రముఖ వాతావరణ శాఖ, ఉద్యాన ఉద్యాన నిపుణులు, శాస్త్రవేత్తలు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.




## మత్తు పదార్థాలపై యుద్ధం

### గంజాయి సాగు చేసిన నిందితుడు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

### 9 గంజాయి మొక్కలు స్వాధీనం

గద్వాల జిల్లా ప్రతినిధి(గట్టు), సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం) గట్టు మండలం బోయలగూడెం గ్రామం పత్తి, మిరప పంటల్లో 9 గంజాయి మొక్కలను సాగు చేస్తుండగా గట్టు పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వీటిని సాగు చేస్తున్న అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయి మొక్కలను సాగుచేసిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు గద్వాల సీఐ టి. శ్రీను తెలిపారు. గురువారం గద్వాల్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...అయిజ మండలం తిత్తోనిదొడ్డి గ్రామానికి చెందిన బస్వాపురం ప్రాణేష్ బోయలగూడెం శివారులో సర్వే నంబర్ లో 382/1 భూమిని కౌలుకు వేసుకున్న పొలంలో మిరప పంట, పత్తి పంటలను సాగు చేస్తున్నాడు. ఎవరికి అనుమానం రాకుండా, అక్రమంగా తన స్వలాభం కొరకు గంజాయి సాగు చేస్తున్నాడని నమ్మదాగిన సమాచారం మేరకు గట్టు ఎస్ఐ కేటిమల్లేష్, అగ్రికల్చర్ ఆఫీసర్, రెవెన్యూ ఆఫీసర్, పంచాయత్ సెక్రెటరీ కలిసి బోయలగూడెం లోని సర్వే నంబర్ లో 382/1 లో నేరస్థుడు మిరప పంట, పత్తి పంట లో అక్రమంగా సాగు చేసిన 9 గంజాయి మొక్కలను అందజా 5–6 ఫీట్ల ఎత్తులో ఉన్న (పచ్చి గంజాయి మొక్కల వేర్లు, ఆకులు, బెరడు అన్నీ కలిపి మూడు కేజీలు) వాటిని పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. గంజాయి సాగును పూర్తిగా అరికట్టడానికి పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని. గంజాయి సాగు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ప్రజలు కూడా మత్తు పదార్థాల నిర్మాణంలో భాగస్వాములు కావాలని, ఎక్కడైనా గంజాయి సాగు లేదా అక్రమ రవాణా లేదా విక్రయం కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గద్వాల్ సీఐ టి.శ్రీను సూచించారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎస్ఐ కేటి మల్లేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి

## హాట్‌స్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి

### భారీ వర్షంతో అధికారులను అప్రమత్తం చేసిన జలమండలి ఎండీ, ఈడీ

ఖైరతాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం) వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఈఆర్‌టీ బృందాలు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి , ఈడీ మయాంక్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్న 2రోజుల్లో ప్రతి రోజు ఉదయం 6 నుంచి 9 గంటలవరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముంపు ప్రాంతాల్లో వరద నీరు తొలగింపు, సివర్ జెట్టింగ్ యంత్రాల ఆపరేషన్లను ఆయా డీజీఎంలు తనిఖీ చేయాలన్నారు. వర్షం కారణంగా రహదారులపై ఉన్న మ్యాన్ హెూళ్ల వద్ద సీవరేజీ ఓవర్ ఫ్లో పై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. అంతేకాకుండా ప్రజల ఇంటి వద్ద చోక్ అయినా సమస్య పరిష్కరించడానికి ప్రాధాన్యమివ్వాలని జీఎంలను ఆదేశించారు. లోతైన మ్యాన్ హెూళ్లు, మురుగు ఉప్పొంగే ప్రాంతాలను సందర్శించి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా తాగునీరు సరఫరా అయ్యే సమయంలో కచ్చితంగా మంచినీటి నాణ్యతను పరీక్షించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా తాగునీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బస్తీలు, లోతట్టు ప్రాంతాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈడీ మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పనిచేసే కార్మికులు పని జరిగే ప్రదేశాల్లో తప్పనిసరిగా హెల్మెట్లు, గ్లౌజులు, గమ్ బూట్స్ ధరించడంతో పాటు ఇతర రక్షణ చర్యలు పాటించేలా చూడాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో క్లోరిన్ మాత్రల్ని పంపిణీ చేయాలని సూచించారు. వీటిని క్వాలిటీ వింగ్ జనరల్ మేనేజర్ ఇతర అధికారుల సమన్వయంతో పంపిణీ చేయాలన్నారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులను సమన్వయం చేసుకుంటూ పనులు చేయాలని తెలిపారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్ మూతలను తెరవకూడదని సూచించారు. ఇతర వివరాలకు జలమండలి కస్టమేర్ కేర్ 155313కి కాల్ చేయాలని వారు కోరారు.




రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) లో గురువారం ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు పాల్గొని తమ కళ్లను పరీక్షించుకున్నారు. అత్తాపూర్ ఐరీస్ కంటి ఆసుపత్రికి చెందిన డాక్టర్ సోనాలి ఆధ్వర్యంలో ఈ పరీక్షలు జరిగాయి.

బుద్వేల్, నమస్తే ఉదయం



# క్రిస్టియన్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

## తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్

జనగామ, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో క్రిస్టియన్ ప్రజల సమస్యలపై జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ లతో కలిసి రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ పాస్టర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేద క్రిస్టియన్ సోదరులకు అందే విధంగా ప్రతి ఆదివారం చర్చ్ లలో తెలియజెప్పాలని సూచించారు. అదే విధంగా సంఘాలలో విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. 4 అంశాలపై సమగ్రంగా చర్చించి పాస్టర్స్ కోరిన విధంగా ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి ముందుగా ప్రతి నియోజకవర్గంలో శ్మశాన వాటిక, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు కు చర్యలు తీసుకుంటామన్నారు. చర్చ్ నిర్మాణాలకు అనుమతులు, కులధ్రువీకరణ పత్రాల మంజూరు కు ప్రభుత్వ నిబంధనల మేరకు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలో క్రిస్టియన్ లు జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడి తమ పరిధిలోని క్రిస్టియన్ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు విజ్ఞాపన పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు ఇవ్వాలన్నారు. తనకు వాట్సాప్ ద్వారా పంపించాలన్నారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ...జిల్లాలో జనాభా లెక్కల ప్రకారం సుమారు 6వేలు క్రిస్టియన్స్ ఉన్నరన్నారు. జనగామ, స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి నియోజక వర్గాలలో బరియల్ గ్రౌండ్ కు చర్యలు తీసుకుంటామని, మున్సిపాలిటీలలో కమ్యూనిటీ హాల్స్ కేటాయించామని వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల మంజూరులో లక్ష్యాలను క్రిస్టియన్ లు సాధించాలన్నారు. చర్చ్ అనుమతుల కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బి.విక్రమ్ కుమార్, జిల్లా లోని చర్చ్ ల పాస్టర్స్ పాల్గొన్నారు.



జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమీక్షా చేస్తున్నా తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్



# ఎర్రమట్టి అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

## తహసీల్దార్ జ్యోతి

అయిజ, సెప్టెంబర్ 18నమస్తే ఉదయం)ఇందిరమ్మ ఇండ్లకు తరలించాల్సిన ఎర్ర మట్టిని అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అయిజ తహశీల్దార్ జ్యోతి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎర్రమట్టి తరలించడానికి ట్రాక్టర్లకు అనుమతులు ఇవ్వగా లబ్దిదారుల ఇండ్ల నిర్మాణానికి కాకుండా పక్కదారి పట్టిస్తున్నారన్నా ఫిర్యాదులు అందడంతో గురువారం అయిజ పట్టణ శివారులో ఎర్రమట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను ఆమె అకస్మికంగా తనిఖీలు చేశారు. అక్రమార్కులు ఇందిరమ్మ ఇండ్ల కంటూ మట్టిని తీసుకెళ్తూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు తేలడంతో ఎర్రమట్టి తరలించడానికి అనుమతులు ఇచ్చిన ట్రాక్టర్ లకు అనుమతులు రద్దు చేసినట్లు తహసీల్దార్ జ్యోతి వెల్లడించారు. నేరుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎర్రమట్టి తరలించడానికి కొత్త ట్రాక్టర్ లకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.




# సెల్ ఫోన్ల దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై నందికర్

గద్వాల జిల్లా ప్రతినిధి (మల్దకల్) సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం)సెల్ ఫోన్ల దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నందికర్ అన్నారు. గురువారం పోయిన సెల్ ఫోన్లను వెతికి పట్టుకున్న ఎస్సై నందికర్ స్థానిక పోలీస్ స్టేషన్ ల్లో బాధితులకు అప్పగించారు. ఎస్సై నందికర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని చిన్న తండా గ్రామానికి చెందిన శంకర్ నాయక్, శేషం పల్లి గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు గ్రామానికి చెందిన చిన్న తిమ్మయ్య సెల్ ఫోన్లు పోయిందని సెప్టెంబర్ 5న మల్దకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వెంటనే సెల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రాంతం వివరాలతో బాధితుల పేరు, చిరునామా, గుర్తింపు పత్రం, ఓటిపి కోసం ఫోన్ నెంబర్ ను ఫిర్యాదులో పొందుపరచాలని సూచించారు. ఆయా వివరాలతో పోర్టల్ లో నమోదు చేసిన అనంతరం పోగొట్టుకున్న ఫోన్ పనిచేయకుండా బ్లాక్ చేసి, ఎవరు వినియోగిస్తున్నారో గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఐ ఎం ఈ ఐ (ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్ మెంట్ ఐడెంటిటి) నంబర్ సహాయంతో సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని బాధితులకు తిరిగి అప్పగించినట్లు ఎస్సై నందికర్ తెలిపారు.



# వసతి గృహాలలో వసతులు కల్పిస్తాం: ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, సెప్టెంబర్18 (నమస్తే ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్సీ బాలుర , బాలికల కళాశాల వసతి గృహాలను మంజూరు చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ఏ ఎస్ సి డి ఓ జె. మల్లేశం వసతి గృహ సంక్షేమ అధికారులు కలిసి గురువారం వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తకోట మండల కేంద్రం జిల్లాలో నే అతి పెద్ద మండలం అని చుట్టుపక్క గ్రామల విద్యార్థులు కొత్తకోటకు వచ్చి చదువుకొని వెళ్లే క్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, కొత్తకోట మండల కేంద్రంలో ఇంటర్ నుంచి పీజీ వరకు వసతిగృహాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ ని కోరడం జరిగిందని చెప్పారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో నూతన వసతి గృహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు జె.బెనర్జీ, ఆనంద్ జి,ఎస్.సంతోష్ కుమార్, కురుమూర్తి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో చిక్కిన ఆర్ఐ, డిప్యూటీ సర్వేయర్

## 40 వేలు ఓ రైతు నుండి డిమాండ్

## బాధితిని ఫిర్యాదుతో ఏసిబి అధికారుల దాడులు

## ఆర్ఐ, డిప్యూటీ సర్వేయర్ కేసులు నమోదు చేసిన ఏసీబీ అధికారులు



ఏసీబీ అధికారులకు చిక్కిన ఆర్ ఐ, డిప్యూటీ సర్వేయర్

సెప్టెంబర్ 18.( నమస్తే ఉదయం) లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు ఇద్దరు రెవెన్యూ సిబ్బంది. గురువారం వనపర్తి జిల్లా కొత్తకోట తహసిల్దార్ కార్యాలయం లో జరిగింది. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తకోట మండలం నీర్వేన్ గ్రామానికి చెందిన ఓ రైతు ఇనాం భూముల ఓ ఆర్ సి కోసం ఆర్డీవోకు దరఖాస్తు చేసుకున్నాడు. ఆర్డిఓ ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించాలని కొత్తకోట తహసిల్దార్ కు పంపారు. ఆర్డీవో ఆదేశాల మేరకు తహసిల్దార్ ఇనాం భూములకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని ఎంఆర్ ఐ వాసు, డిప్యూటీ సర్వేయర్ నవీన్ రెడ్డికి బాధ్యత అప్పగించారు. ఈ మేరకు వీరు ఇరువురు ఆ రైతు నుండి 40 వేల రూపాయలు ఇస్తే నివేదికను అనుకూలంగా ఇస్తామని చెప్పారు. అన్ని డబ్బులు ఇవ్వలేను అని పదేపదే చెప్పినప్పటికిని అధికారులు వినలేదు. దీనితో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. అతని ఫిర్యాదు మేరకు లంచం కోసం వాసు, నవీన్ రెడ్డి డిమాండు చేసినట్లు ఏసీబీ ఆధారాలను సేకరించి మహబూబ్ నగర్ ఏసీబీ డి.ఎస్.పి బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం లింగస్వామి, జిలాని, కిషన్ నాయక్, తాసిల్దార్ కార్యాలయంలో సోదాలు నిర్వహించి ఇరువురి అధికారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని లంచం డిమాండ్ చేసిన ఇరువురు అధికారులను శుక్రవారం కోర్టులో ప్రవేశపెడతామని డీఎస్పీ బాలకృష్ణ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఏ శాఖకు సంబంధించిన ప్రభుత్వ ఉద్యోగి లంచం అడుగుతే తమకు ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు ప్రజలకు సూచించారు.



రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి కి వినతి పత్రం అందచేస్తున్న సీ పి ఐ నాయకులు

# చింతల్మెట్, సులేమాన్ నగర్‌లలో బస్తీ దవాఖానలు ఏర్పాటు చేయాలి

బుద్వేల్, సెప్టెంబరు 18 (నమస్తే ఉదయం): చింతల్ మెట్, సులేమాన్ నగర్ ప్రాంతాలలో పేద ప్రజలు ఎక్కువ గా నివాసం ఉంటారని, వారు నివాసం ఉంటున్న ప్రాంతాలలో బస్తీ దవాఖాన లు ఏర్పాటు చేయాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా నాయకులు పుస్తకాల నర్సింగరావు అన్నారు. ఈ మేరకు స్థానిక నాయకులతో కలసి ఆయన గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు. డిప్యూటీ కమిషనర్ ను కలసిన వారిలో నాయకులు కన్యగారి నర్సింహ్మారెడ్డి, ఎంఎ రియాజ్, జే ఆనంద్ గౌడ్, జె. విజయానంద్ గౌడ్, ఎండీ ఖాజా, జి.సత్యనం, సదానంద్ గౌడ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# కిస్మత్‌పూర్‌లో హత్యకు గురైన మహిళ ఆచూకి లభ్యం

బుద్వేల్, సెప్టెంబరు 18 (నమస్తే ఉదయం): ఈ నెల 16న కిస్మత్ పూర్ ఈసా బ్రిడ్జి క్రింద హత్యకు గురై కనిపించిన యువతి ఆచూకి లభించింది. ఆమె నగరానికి చెందిన 32 సం వత్సరాల వయస్సు గల మహిళ గా పోలీసులు గుర్తించారు. ఆ మహిళ రెండో భర్త వచ్చి తన భార్య కనిపించడం లేదని రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు తమ వద్ద ఉన్న ఫోటోను చూపి హత్యకు గురైంది ఆ వ్యక్తి భార్య అని నిర్ధారించారు. నాలుగు రోజులుగా తన రెండవ భార్య కనిపించడం లేదని ఆమె రెండో భర్త పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నాడు. కిస్మత్ పూర్ ప్రాంతానికి కల్లు త్రాగడానికి వచ్చేదని తెలిపాడు. మహిళ హత్య కు గల కారణాలపై రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. త్వరలోనే మహిళ ను హత్య చేసిన నిందితులను అరెస్ట్ చేస్తామని రాజేంద్రనగర్ ఇన్ స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ



దొంగతనం జరిగిన ఇల్లు

బుద్వేల్, సెప్టెంబరు 18 (నమస్తే ఉదయం): ఓ ఇంట్లో దొంగలు పడి 47 తులాల బంగారం, రూ. 11వేల నగదు, ఆరు ఖరీదైన వాచీలను ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాస్త్రీపురం కింగ్స్ కాలనీలో జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. కింగ్స్ కాలనీలో నివాసం ఉండే సయ్యద్ నూర్ ఉల్ హసన్ కుటుంబం ఎక్కువ రోజులు సౌదీ అరేబియా లో ఉంటుం టారు. అగస్టు 21న కింగ్స్ కాలనీలోని ఇంటికి తాళం వేసి సౌదీ కి వెళ్లారు. ఇంటి దాబా పై వాచ్మెన్ పవన్ చత్రీ ఉంటున్నారు. బుదవారం రాత్రి ఇంట్లో శబ్దం కావడంతో వాచ్మెన్ క్రిం దికి వచ్చి చూసాడు. అప్పటికే ఇంటి వెనుకాల తాళాలు పగులగొట్టి ఉ ండటం గమనించాడు. వెం టనే సయ్యద్ నూర్ ఉల్ హసన్ బందువు, స్థానికంగా ఉండే ఆస్లాం కు సమాచారం అందజేశారు. అస్లాం సం ఘటన స్థలానికి వచ్చి ఇంట్లో చోరీ జరిగినట్లు నిర్ధారించుకున్నారు. మైలార్ దేవుపల్లి పోలీసులకు పిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న డీఐ మక్సూద్ అలీ డాగ్ స్క్వాడ్ ఫింగర్ ప్రింట్ బృందాలను పిలిపించి వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# చిన్నారులను బడిలో చేర్పించిన అధికారులు

కేటిదొడ్డి, సెప్టెంబర్18 (నమస్తే ఉదయం) బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం కేటిదొడ్డి మండలంలో పూజారి తాండ, గువ్వలదిన్నె గ్రామాలలో డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించేందుకు విద్యాశాఖ అధికారులు, చైల్డ్ లైన్ అధికారులు పొలం బాట పట్టారు. ఈ సందర్భంగా పత్తి చేనులో పని చేస్తున్న బాలలను గుర్తించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య పైన అవగాహన కల్పించారు. విద్యతో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని, విద్యకు పేదరికం అడ్డు రాకూడదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, నాణ్యమైన బోజనం అందిస్తోందని తల్లిదండ్రులు సూచించారు. అనంతరం డ్రాప్ట్ అవుట్ పిల్లలను తిరిగి స్కూల్లో జాయిన్ చేయించారు. ఈ యొక్క కార్యక్రమంలో నందిన్నె జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం విజయభాస్కర్, చైల్డ్ ప్రొటెక్షన్ ప్రతినిధులు పద్మ, సరాగిణి, ఉపాధ్యాయులు అయేషా, రాధిక పాల్గొన్నారు.



స్వచ్ఛతా హీ సేవా-2025 కార్యక్రమంలో బచ్చన్నపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు టీ షర్టులను పంపిణీ చేస్తున్న జిల్లా ఇన్చార్జి కలెక్టర్

# స్వచ్ఛతయే మన నినాదం ఆరోగ్యమే అన్నింటికన్నా ప్రధానం

## ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం): సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2వ తారీఖు వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవ -2025 పక్షోత్సవాలలో భాగంగా జిల్లా లోని బచ్చన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ బచ్చన్నపేట ప్రధాన కూడలిలో విద్యార్థులు, మహిళా సంఘ సభ్యుల, గ్రామ ప్రజలచేత మానవహారం, ర్యాలీ, స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించి తదనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్లో సుమారు 600 మంది తో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్, మాట్లాడుతూ స్వచ్ఛతయే మన నినాదం - ఆరోగ్యమే అన్నింటికన్నా ప్రధానం అని అన్నారు. అందుకు ప్రతీ ఒక్కరూ స్వచ్ఛత పాటించాలని , పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో స్వచ్ఛత పై నిర్వహించిన రంగోళి, చిత్రలేఖనం పోటీల ని తిలకించి విజేతలకి బహుమతులని ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో డీపీవో స్వరూప, డి సి - ఎస్బిఎం కర్ణాకర్, ఎంపీడీఓ, ఎంపీవో మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి శిశు మందిరాలలో విలువలతో కూడిన విద్య

### డి ఆర్ డి ఓ మాజీ చెర్మెన్ డాక్టర్ సతీష్ రెడ్డి





బండ్లగూడ, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం) సరస్వతి శిశు మందిరాలలో విలువలతో కూడిన విద్యను అందించడం అభినందనీయమని డి ఆర్ డి ఓ మాజీ చైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి అన్నారు. గురువారం నగర శివారు బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండ్లగూడ జాగీర్ లో గల శ్రీ శారదధామం సరస్వతి విద్యాపీఠం లో మూడు రాష్ట్రాల దక్షిణ మధ్య క్షేత్ర శిశుమందిరాల సైన్స్ ఫెయిర్ ను జ్యోతి ప్రజ్వలన చేసి డి ఆర్ డి ఓ మాజీ చెర్మెన్ డాక్టర్ సతీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మూడు రాష్ట్రాల కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లకు చెందిన సుమారు 350 మంది విద్యార్థిని విద్యార్థులు వైజ్ఞానిక నమూనాలను తయారు చేసుకొని ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర అధ్యక్షులు చామర్తి ఉమా మహేశ్వరరావు , దక్షిణ మధ్య ప్రశిక్షణ ప్రముక్ రావుల సూర్యనారాయణ ప్రాంత సంఘటన కార్యదర్శి పథకమూరి శ్రీనివాస్ రావు, ప్రాంత కార్యదర్శి అనగా వెంకటలక్ష్మి లు పాల్గొన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెర్ ను సతీష్ రెడ్డి తిలకించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ..శ్రీ సరస్వతి శిశుమందిర్ లో జరుగుతున్న విజ్ఞాన మేళా సైన్స్ ఫెర్ లో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందన్నారు. శిశుమందిరాలలో విలువలతో కుటుంబ వ్యవస్థ ,క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు బోధిస్తారన్నారు. విద్యార్థులు చక్కటి అన్వేషకులూ నిర్మాణం కావాలి ఆలోచనలే అన్వేషణకు దారి తీస్తాయి అందుకొరకు నిరంతరం ఈనాటి పరిస్థితులకు అనుగుణంగా ప్రస్తుత వర్తమానంలో ఉన్న సాకేతికథను టెక్నాలజీ ని జోడించు కుంటూ ముందుకు వెళ్ళాలన్నారు. ప్రస్తుతం అన్ని అందుబాటులో ఉన్నాయి ప్రపంచాన్నంత మనం ఎక్కడ ఎం జరిగిన క్షణాల్లో తెలుసుకుంటున్నారని మనం కూడా ప్రస్తుతం జరుగుతున్న విషయాలను తెలుసుకుంటూ నూతనత్వాని అన్వేషించాలన్నారు. విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలన్నారు. ఈ కార్యక్రమం సరస్వతి శిశుమంధీర్ పాఠశాలలో మూడు రోజులపాటు జరుగుతుంది . శనివారం సాయంత్రంతో పూర్తి అవుతుంది.



రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం పక్కన గల హై కోర్టు కు కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ

## రాజేంద్ర నగర్‌లో పర్యటించిన విద్యుత్ సీఎండీ

రాజేంద్ర నగర్, సెప్టెంబరు 18(నమస్తే ఉదయం) : అగ్రికల్చరల్ యూనివర్సిటీ దగ్గర లో నూతన హై కోర్ట్ భవనం నిర్మించ తలపెట్టిన ప్రతిపాదిత స్థలాన్ని, రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని వివిధ బస్తీలను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ గురువారం సందర్శించారు. హై కోర్ట్ నిర్మించ తలపెట్టిన ప్రతిపాదిత స్థలంలో నిర్మాణాలకు అడ్డుగా వున్న 33 కేవీ, 11 కేవీ మరియు %టా% లైన్ ల తొలగింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా, నూతన హై కోర్ట్ ప్రాంగణంలో ఒక విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సంబంధిత అధికారులను కోరారు. దీని వలన హై కోర్ట్ తో పాటు పక్కన వున్న కాలనీలకు, బస్తీలకు ఏంటో ప్రయోజనకరంగా వుంటుందన్నారు.

రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని వినాయక్ నగర్ బస్తీ, శివరాంపల్లి ప్రాంతంలోని పలు బస్తీలలో పర్యటించారు. పర్యటనలో భాగంగా %టా% ఓవర్ హెడ్ కండెక్టర్ల స్థానంలో ఎయిర్ బంచ్డ్ కేబుల్ ను ఏర్పాటు పనులను పరిశీలించారు. డివిజన్ పరిధిలో ఇప్పటికే 10 కిలో మీటర్ల మేర ఎయిర్ బుంచెడ్ కేబుల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బస్తీ బాట కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది బస్తీలోని ప్రతి గల్లీని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. కింది స్థాయిలో ముందు జాగ్రత చర్యలు చేపడితే అంతరాయాలకు గాని, విద్యుత్ ప్రమాదాలు వంటివి నివారించవచ్చని తెలిపారు.

ఈ సమావేశంలో సీఎండీతో పాటు, సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్) డా. నరసింహులు, సూపెరింటెండింగ్ ఇంజినీర్ డీ ఎస్ మోహన్, డివిజనల్ ఇంజినీర్ పి రత్నాకర్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రాజు పుట్టినరోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం) కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంధం రాజు పుట్టినరోజు వేడుకలు గురువారం కెపిహెచ్బి కాలనీ సెవెంత్ పేస్ పెద్దమ్మ ఆలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేకు కట్ చేసి గంధం రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవలు అందించడం ద్వారా పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరిసతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందచేస్తున్న బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు

## బీసీలకు న్యాయం చేయాలి

బుద్వేల్, సెప్టెంబరు 18 (నమస్తే ఉదయం): జనాభ ప్రాదిపాదికన బీసీలకు ఎంపీటీసీ, సర్పం చ్, వార్డు సభ్యుల విషయంలో అవకాశాలు కల్పించాలని, నామినేటేడ్ పోస్టులను కూడా బీసీలకు కేటాయించాలని కోరుతు గురువారం బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు పల్నాటి యాదయ్య ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. బీసీలకు రాజ్యాంగ పరంగా రావాల్సిన అన్ని హక్కులను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జె.సదానందం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## కుటీర పరిశ్రమలకు అవసరమయ్యే సాధనాలు కనిపెట్టింది విరాట్ విశ్వకర్మ

### మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)నాగరికతలో భాగంగా కుటీర పరిశ్రమలకు అవసరమయ్యే సాధనాలను కనిపెట్టింది విశ్వకర్మ అని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ లో శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిముట్లు సృష్టించిన మహనీయుడు విశ్వకర్మ అని, వారి జయంతిని ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్, తుకారాం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు

### హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)శేరిలింగంపల్లి నియోజక వర్గం, హైదర్ డివిజన్ పరిధిలోని సమత నగర్ కాలనీ నుండి ప్రగతి నగర్ వెళ్లే మెయిన్ రోడ్ నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని ప్రజలు, కాలనీ వాసుల సమాచారం మేరకు ట్రాఫిక్, హార్టికల్చర్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారితో కలసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఎలక్ట్రిక్ పోల్స్, ఎండిపోయిన చెట్లు వల్ల ప్రజలు నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, సంతులిత, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని, అదేవిధంగా ప్రజలు అందరూ కలిసి డివిజన్ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, డివిజన్ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, డివిజన్ లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ ఎలక్ట్రికల్ ఏఈ దయానంద్, ట్రాఫిక్ ఏ ఎస్ ఐ ప్రభాకర్, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ లైన్ మెన్ సుధాకర్, హార్టికల్చర్ విభాగం దాసు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## కూకట్‌పల్లి డివిజన్ ప్రగతి నగర్1లో విద్యుత్ శాఖ అధికారులు బస్తీబాట

### బస్తీ అధ్యక్షులు మాచర్ల విష్ణు వినతి మేరకు అవసరమయిన చోట విద్యుత్ స్తంభాల ఏర్పాటు హామీ

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం) కూకట్ డివిజన్ లో విద్యుత్ శాఖ అధికారులు సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన బస్తీబాట కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ 1 లో గల విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఇళ్లను అనుకొని ఉండటం తో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల షాక్ సర్క్యూట్ వస్తున్నాయని ప్రగతి నగర్ 1 అధ్యక్షులు మాచర్ల విష్ణు డీఈ ప్రియ, ఏడిఇ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన అధికారులు గురువారం బస్తీ అధ్యక్షులు మాచర్ల విష్ణు తో కలిసి బస్తీలో పర్యటించారు. సమస్యల పై స్పందించిన అధికారులు త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వెంటనే పరిష్కరించ్టే విధంగా చర్యలు తీసుకుంటామని బస్తీ వసులకు హామీ ఇచ్చారు. బస్తీ లో చేపడుతున్న నిర్మాణాలను విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండేటట్టు జాగ్రత్తలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈ పీరు నాయక్, లైన్మెన్ తులసిరాం, ప్రగతి నగర్ జెనరల్ సెక్రటరీ రఘు గౌడ్, క్యాషియర్ శంకర రావు, శ్రీరాములు వెంకటేష్, వాణి, అనిత, రాజేందర్ నాయక్, శివ, బాలరాజు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గడ్డం రంజిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)చేవెళ్ల మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టిపియుఎస్ రాష్ట్ర కార్యదర్శి, రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు, కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజల బాగోగులు చూసుకుంటూ ఎన్నో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులు రంజిత్ రెడ్డి అని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపియుఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థిగా దేదీప్య

### హర్షం వ్యక్తం చేసిన కాకతీయ స్కూల్ డైరెక్టర్ తిరుపతి రావు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం) ప్రతి సంవత్సరం భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థి పురస్కారంలో భాగంగా ఈ సంవత్సరం కూకట్ పల్లి డివిజన్ లోని దీనబందు కాలనీలో గల కాకతీయ హై స్కూల్ నుండి పదవతరగతి అభ్యసిస్తున్న డి. దేదీప్య ను ఉత్తమ విద్యార్థినిగా నిర్ణయించి అవార్డు ప్రధానం చేశారు. అనంతరం కాకతీయ స్కూల్ డైరెక్టర్ తిరుపతి రావు మాట్లాడుతూ విద్యార్థిని దేదీప్య ఎంతో శ్రద్ధతో చదివి ఉత్తమ విద్యార్థిగా ఎంపికవ్వడం తనకు ఎంతో ఆనందంగా ఉందంటూ ఇలానే మన స్కూల్ ప్రతీ విద్యార్థి శ్రద్ధతో చదివి ఎంతో ఉన్నతస్థాయికి ఎదిగి తల్లితండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి మంచిపేరు తేవాలంటూ ఇలాంటి పురస్కారాలు మరెన్నో సాధించాలని అన్నారు. విద్యార్థిని అమ్మ ( నాగమణి ) మాట్లాడుతూ వారి కుమార్తె దేదీప్య కు ఉత్తమ విద్యార్థి అవార్డు రావడం ఎంతో గర్వకారణంగా ఉందని తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కాకతీయ హై స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. ఎస్.యెన్. మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ పరమేశ్వరి, స్కూల్ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు విజయలక్ష్మి, మేరీ, ఆనంద్, మద్దిలేటి, సింధూర్ ప్రభానంద్, ఆఫీస్ స్టాఫ్, కవిత, దుర్గ భవాని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733